ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

యువజన అభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (సాం &అ భా) శాఖ - ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏర్పాటు)- తెలుగు అభివృద్ధి అధారిటీకి సభ్యులుగా 4 గురు వ్యక్తులను ఎంచుకోవడం కొరకు ముగ్గురు సభ్యులతో కూడిన శోధన కమిటీ (సెర్చ్ కమిటీ) ని ఏర్పాటు – ఉత్తర్వులు జారీ.

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (సాం &అ భా) శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య.**190** తేది:**14.10.2022**

క్రింది వాటిని పరిశీలించండి

1) జి.ఓ. ఎం.ఎస్. నం. 40, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక (పిఎంయు) శాఖ, తేది 10.07.2018.
2) జి.ఓ. ఎం.ఎస్. నం. 13, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక (సాం &అ భా) శాఖ, తేది. 05.07.2022.

****

ఉత్తర్వు:

సూచిక 1 నందు, ప్రభుత్వ ఉత్తర్వులో తెలుగు అమలు మరియు భాషాభివృద్ధి కొరకు యువజానాభ్యుదయ, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక (పిఎంయు) శాఖ వారు ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏర్పాటు),నియమాలు, 2018 ను జారీ చేసియున్నారు. సూచిక 2 నందు, శ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ అధికార భాషా సంఘం వారిని అదనంగా ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.

2. పై అంశములను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, తెలుగు అభివృద్ధి ప్రాధికార సంస్థ కు తెలుగుపై ప్రత్యేక పరిజ్ఞానం ఉన్న 4 గురు వ్యక్తులను ఎంచుకోవడం కొరకు క్రింది ప్రతిపాదించబడిన ముగ్గురు సభ్యులతో కూడిన శోధన కమిటీ (సెర్చ్ కమిటీ) ఏర్పాటు చేయటం జరిగింది.

1. జి.వి.డి. కృష్ణ మోహన్, ప్రభుత్వ సలహాదారు - చైర్మన్
2. ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్
3. సెక్రటరీ, సర్వీసెస్, సాధారణ పరిపాలన శాఖ

3. ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సంస్కృతి కమిషన్, విజయవాడ తదనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటారు.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వులు మేరకు వారి పేరు మీదుగా జారి చేయడమైనది)

రజత్ భార్గవ

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

టు

సంభందిత కమిటీ సభ్యులకు.

ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఆంధ్ర ప్రదేశ్ సంస్కృతి మరియు సృజనాత్మకత కమిషన్, విజయవాడ.

ప్రతి

శ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ భాషా సంఘం.

గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రధాన కార్యదర్శి వారి ముఖ్య కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వారికి.

గౌరవ మంత్రి వర్యులు పర్యాటకం, తెలుగు భాష మరియు సంస్కృతి వారి ప్రత్యేక విధి అధికారికి.

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వారి ప్రత్యేక విధి అధికారి గారికి.

ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారి ప్రత్యేక కార్యదర్శి గారికి.

ఎస్ ఎఫ్ /ఎస్ సి

// ఉత్తర్వుల మేరకు జారి చేయడమమైనది //

వి.విజయరాజు
విభాగాధికారి